
నమస్తే తెలంగాణ
Telangana Today
నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శుక్రవారం 14 మార్చి 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# ప్రత్యేక తెలంగాణను కోరిన తొలి రాజకీయ పార్టీ?



## గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం
### తెలంగాణ ఉద్యమ చరిత్ర

### మార్చి 10 తరువాయి

**17. కింది వాటిలో తప్పుగా ఉన్నది గుర్తించండి.**
ఎ) పోటీ తెలంగాణ ప్రజా సమితిని శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేశాడు
బి) తెలంగాణ మృతవీరుల దినం మే 17న జరుపుకొన్నారు
సి) ప్రధాని ఇందిరాగాంధీ 1969, జూన్ 4న హైదరాబాద్‌కు వచ్చారు
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : బి**

**వివరణ :** గన్ పార్క్ దగ్గర అమరవీరుల స్మారక స్థూపరూపశిల్పి ఎక్కా యాదగిరిరావు.
- స్థూపం ప్రత్యేకత : 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన 369 మందికి స్మారకంగా దీన్ని నిర్మించారు. నల్లరాతి స్థూపం అడుగు భాగంలో 9 రంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాలు అమరవీరుల శరీరాల్లోకి దూసుకుపోయిన బుల్లెట్ గుర్తులు. స్థూపంలో ఎర్రరాతి నల్లరాతిపై భాగంలో ఉంటుంది. ఈ ఎర్రరాయి సాహసాన్ని తెలుపుతుంది. ఎర్ర రాతి భాగంలో మకర తోరణం ఉంటుంది. ఈ తోరణం అమరవీరులకు జోహార్లు సూచిస్తుంది. ఎర్రరాతి పై భాగంలో మళ్లీ నల్లరాతిలో 9 గీతలు ఉంటాయి. ఈ గీతలు 9 జిల్లాలను సూచిస్తాయి. నల్లరాతి స్తంభం పైభాగంలో ఎర్రరాతి ఉంటుంది. దీనిలో అశోక చక్రం ఉంటుంది. ఈ చక్రం ధర్మాన్ని, సాహసాన్ని, నిజాయితీని సూచిస్తుంది. ఈ స్థూపం చివరి భాగంలో 9 తెల్లరాతి పుష్పాలు ఉంటాయి. ఇవి శాంతికి, త్యాగానికి చిహ్నాలుగా ఉంటాయి. ఈ స్థూపం నిర్మాణం 1975లో పూర్తిచేశారు.

**18. 1969 తెలంగాణ ఉద్యమ తొలి అమరజీవి, 17 సంవత్సరాల శంకర్ ఎలా, ఎక్కడ మరణించాడు?**
ఎ. ఖమ్మంలో ఆమరణ నిరాహార దీక్ష పిలుపులో
బి. ఖమ్మంలో జరిగిన పోలీసు కాల్పుల్లో
సి. హైదరాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో
డి. వరంగల్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో
ఇ. సదాశివపేటలో జరిగిన పోలీస్ కాల్పుల ఘటనలో **జవాబు : ఇ**

**వివరణ :**
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన 1969, ఆందోళనపై మునుపటి కథనం కొనసాగింపుగా జీవో 36పై ఈ కథనం ఉంది.
- 1969 ఆందోళనలో మొదటి అమరవీరుడు
- 1969, జనవరి 24న ఆందోళనలో భాగంగా సదాశివపేటలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌ను విద్యార్థుల బృందం ఘెరావ్ చేసింది. దీనికి ప్రతిస్పందనగా పోలీసులు కాల్పులు జరిపారు. ఇందులో పలువురు విద్యార్థులు గాయపడ్డారు, వారిలో ఇద్దరు - శంకర్, కృష్ణ - చికిత్స పొందుతూ మరణించారు
- కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజూరాబాద్‌లో ఆంధ్రా ఉద్యోగులపై తెలంగాణ ఆందోళనకారులు ఘెరావ్ చేశారు. తెలంగాణ మంత్రికి ఖమ్మం విద్యార్థులు కంకణాలు సమర్పించారు.
- జంటనగరాల్లోని వివిధ ప్రభుత్వ సంస్థల బోర్డుల్లో ఆంధ్రా అనే పదానికి నల్ల రంగు వేశారు. ఆంధ్రా మహిళా సభ పేరును తెలంగాణ మహిళా సభగా మార్చాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని యాజమాన్యాన్ని అభ్యర్థించారు.
- 1969, జనవరి 25న విద్యార్థుల జేఏసీ నిరసనకు పిలుపునిచ్చారు. దీంతో ఉస్మానియా యూనివర్సిటీ వీసీ క్యాంపస్ కాలేజీలను మూసివేయాలని ఆదేశించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాలలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు హాజరై ఆందోళన సభను ఏర్పాటు చేశారు. సదాశివపేటలో 144 సెక్షన్ విధించారు.
- జీవో 36లో పేర్కొన్న విధంగా తెలంగాణ మిగులు నిధులను అంచనా వేయడానికి కాగ్ కుమార్ లలిత్‌ను హైదరాబాద్‌కు పంపింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా ఆంధ్రాలో ఆందోళనలు జరిగాయి. తెలంగాణలో ఆంధ్రా వారిపై దాడులు జరగడం వల్ల రాజధానిని విజయవాడగా మార్చాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.
- ఆంధ్రాలో ఆందోళనకారులు ఆంధ్రా నుంచి తెలంగాణకు వెళ్లే వ్యాన్స్, బస్సులకు రంగులు వేసి నినాదాలు చేశారు.
  1. ఆంధ్ర ప్రజల హక్కులను కాపాడండి
  2. రాజధానిని విజయవాడకు మార్చండి
  3. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం లేదు
- 1969, జనవరి 27న శంకర్ 1969 ఆందోళనలో మొదటి అమరవీరుడు. అతని మరణంపై స్పందనలు :
- హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని విపక్ష సభ్యులు శంకర్‌కు సంతాప తీర్మానాన్ని ఆమోదించాలని కోరగా, దాన్ని ఆమోదించకపోవడంతో వారు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.
- శంకర్ మృతికి సంతాపంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు 2 నిమిషాలు మౌనం పాటించి, రాష్ట్ర సాధన కోసం తెలంగాణ 2వ అధ్యాయం ప్రారంభమైందని విద్యార్థి జేఏసీ ప్రకటించింది.
- 1969, మార్చి 1న తెలంగాణకు చెందిన విద్యార్థి ప్రతిపాదనలు, ఇతర ప్రముఖులతో సమావేశం నిర్వహించనున్నట్లు విద్యార్థి నాయకుడు మల్లికార్జున్ ప్రకటించారు.
- కేటీపీఎస్‌లోని 200 మంది నాన్ ముల్కీ ఉద్యోగులను ఆంధ్రాకు బదిలీ చేశారు. పోటు కృష్ణమూర్తి 14 రోజుల నిరాహార దీక్ష విజయవంతం అయ్యిందనడానికి ఈ బదిలీ సూచన.
- గుంటూరు జిల్లాలో జరిగిన ఆందోళనలో పోలీసుల కాల్పుల్లో ఓ విద్యార్థి మృతి చెందాడు. ఆంధ్రాలో పలు చోట్ల మర్రి చెన్నారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.
- 1969, జనవరి 28న తెలంగాణ విమోచన ఉద్యమ సమితి సమావేశం వరంగల్‌లో జరిగింది. సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు
  1. సీఎం రాజీనామా చేయాలి
  2. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి
- 1969, జనవరి 29: తెలంగాణలో కొన్ని చోట్ల షూట్ ఎట్ సైట్ ఆర్డర్లు జారీ అయ్యాయి. నల్లగొండ జిల్లాలో ఆంధ్రులపై దాడులు జరుగుతున్నాయని ఆంధ్రా పత్రికల్లో వచ్చిన కథనాలను కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఖండించారు.
- ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్యార్థులను హాస్టళ్లను ఖాళీ చేయించారు. దీంతో ఆందోళనకు గురైన మల్లికార్జున్ విద్యార్థులను తరగతులకు హాజరు కావాలని కోరారు. అయితే విద్యార్థులు నిరాకరించి మల్లికార్జున్‌ను ఒప్పించి సమ్మె కొనసాగించారు.

**19. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ప్రత్యేక తెలంగాణను కోరిన తొలి రాజకీయ పార్టీగా 'స్వతంత్ర పార్టీ' చరిత్రలో నిలిచింది
2. గౌతు లచ్చన్న ఆంధ్రప్రాంతానికి చెందినవాడు
3. గౌతు లచ్చన్న అధ్యక్షతన సమావేశమైన స్వతంత్ర పార్టీ కార్యవర్గం 'ప్రత్యేక తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ
**జవాబు : డి**

**వివరణ :**
- ప్రత్యేక తెలంగాణను కోరిన తొలి రాజకీయ పార్టీగా 'స్వతంత్ర పార్టీ'
- గౌతులచ్చన్న అధ్యక్షతన సమావేశమైన స్వతంత్ర పార్టీ కార్యవర్గం 'ప్రత్యేక తెలంగాణ'ను ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది
- గౌతు లచ్చన్న ఆంధ్ర ప్రాంతానికి చెందినవాడు

**20. 1971 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన తెలంగాణ ప్రజాసమితి (టీపీఎస్) అభ్యర్థులను వారి నియోజకవర్గాలతో జతపరచండి.**

| నియోజకవర్గం | గెలిచిన టీపీఎస్ అభ్యర్థి |
|---|---|
| 1. మహబూబ్ నగర్ | ఎ. ఎం. భీష్మదేవ్ |
| 2. నాగర్ కర్నూల్ | బి. జే రామేశ్వరరావు |
| 3. సికింద్రాబాద్ | సి. ఎం.ఎం. హాషీం |
| 4. పెద్దపల్లి | డి. వీ తులసీరాం |
| 5. నల్లగొండ | ఇ. కే రామకృష్ణారెడ్డి |
| 6. కరీంనగర్ | ఎఫ్. ఎం సత్యనారాయణరావు |

ఎ) 1-బి, 2-ఎ, 3-డి, 4-ఎఫ్, 5-సి, 6-ఇ
బి) 1-ఎ, 2-ఇ, 3-సి, 4-డి, 5-బి, 6-ఎఫ్
సి) 1-సి, 2-బి, 3-ఎ, 4-ఇ, 5-ఎఫ్, 6-డి
డి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఎఫ్, 6-ఇ
**జవాబు : డి**

**వివరణ :**
1. మహబూబ్ నగర్ - జే రామేశ్వరరావు
2. నాగర్ కర్నూల్ - ఎం. భీష్మదేవ్
3. సికింద్రాబాద్ - ఎం.ఎం. హాషీం
4. పెద్దపల్లి - వీ తులసీరాం
5. నల్లగొండ - కే రామకృష్ణారెడ్డి
6. కరీంనగర్ - ఎం సత్యనారాయణరావు
7. వరంగల్ - ఎస్ బీ గిరి
8. మెదక్ - మల్లికార్జున్
9. హైదరాబాద్ - జీ ఎస్ మేల్కోటే
10. సిద్దిపేట - జీ వెంకటస్వామి

**21. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. 1969, జనవరి 28న కాళోజీ నారాయణ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ విమోచన ఉద్యమ సమితి సదస్సు జరిగింది.
2. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి అని తీర్మానాలు చేశారు
3. ఈ సదస్సు అధ్యక్షత వహించింది కాళోజీ నారాయణరావు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3
**జవాబు : బి**

**వివరణ :**
**తెలంగాణ విమోచనోద్యమ సమితి**
- జనవరి 28న కాళోజీ నారాయణ రావు ఆధ్వర్యంలో వరంగల్‌లో 'తెలంగాణ విమోచన ఉద్యమ సమితి' సదస్సు జరిగింది
- ఈ సదస్సుకు అధ్యక్షత వహించింది నారాయణరావు - కాళోజీ
- ఈ సదస్సు తీర్మానాలు
  - ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి
  - రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి

**22. 1969 రెడ్డి హాస్టల్ సదస్సుకు సంబంధించి కింది వాటిలో సరైనది?**
1. ఈ సదస్సుకు అధ్యక్షత వహించింది సదాలక్ష్మి
2. ఈ సదస్సు తీర్మానంలో భాగంగా 1969, ఏప్రిల్ 9లోగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి అని తీర్మానించారు
3. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర మ్యాప్‌ను ఆవిష్కరించింది మల్లికార్జున్
4. ఈ సదస్సులో క్విట్ తెలంగాణ అనే నినాదాన్ని కాళోజీ నారాయణరావు ఇచ్చారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 4 సరైనవి డి) 1, 2, 3, 4
**జవాబు : ఎ**

**వివరణ : రెడ్డి హాస్టల్ సదస్సు**
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లక్ష్యంగా 1969, మార్చి 8, 9 రెండు రోజులు హైదరాబాద్‌లోని హాస్టల్‌లో తెలంగాణ సదస్సును నిర్వహించారు
- ఈ సదస్సుకు అధ్యక్షత వహించింది - సదాలక్ష్మి
- ఈ సదస్సుకు ప్రారంభోపన్యాసం చేసింది - ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ రావాడ సత్యనారాయణ
- ఈ సదస్సులో ప్రసంగించిన ముఖ్యవక్తలు
  . వందేమాతరం రామచంద్రరావు ఎస్‌బీ గిరి
  . మల్లికార్జున్ . శ్రీధర్ రెడ్డి
  . వై రామూర్తి నాయుడు (హైదరాబాద్ మాజీ మేయర్)
  . మేజర్ రంగస్వామి (రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్)

**ఈ సదస్సు తీర్మానాలు**
- ప్రత్యేక తెలంగాణ తప్ప మరోటి అంగీకరించేది లేదు
- ప్రత్యేక తెలంగాణ ఏర్పడే వరకు విద్యార్థులు నిరవధిక సమ్మె చేయాలి
- సదస్సుకు హాజరైన దాదాపు 30 వేల మంది ప్రజల చేత ప్రత్యేక తెలంగాణను సాధించి తీరుతామని ప్రతిజ్ఞ చేయించారు
- ఏప్రిల్ 9లోగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సదస్సు తీర్మానించింది

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్


### విద్య, ఉద్యోగ సమాచారం

**టీజీ పీజీఈసెట్...**

**తెలంగాణ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ (టీజీ పీజీఈసెట్)-2025 నోటిఫికేషన్‌ను జేఎన్‌టీయూహెచ్ విడుదల చేసింది.**
- టీజీ పీజీఈసెట్ -2025
- **కోర్సులు:** ఎంఈ/ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ -డీ (ఫుల్ టైం)
- **విభాగాలు:** ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్, బయోమెడికల్, బయోటెక్నాలజీ, సివిల్, కెమికల్, సీఎస్ఈ, ఐటీ, ఈఈఈ, ఈసీఈ, ఫుడ్ టెక్నాలజీ, మైనింగ్, నానో టెక్నాలజీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 19
- **వెబ్‌సైట్:** https://pgecet.tgche.ac.in

**ఏవీఎన్ఎల్‌లో...**

**ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ (ఏవీఎన్ఎల్)లో కాంట్రాక్ట్/ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** సీఎన్‌సీ ఆపరేటర్, అసిస్టెంట్ లీగల్, స్టోర్‌కీపర్, జూనియర్ మేనేజర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 4
- **వెబ్‌సైట్:** https://avnl.co.in

**స్పోర్ట్స్ కోటాలో...**

**భారత ప్రభుత్వ పరిధిలోని ప్రిన్స్‌పల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కం ట్యాక్స్ ప్రతిభావంతులైన క్రీడాకారుల నుంచి కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.**
- **మొత్తం ఖాళీలు:** 56
- **పోస్టులు:** గ్రేడ్-2 స్టెనోగ్రాఫర్, ట్యాక్స్ అసిస్టెంట్, ఎంటీఎస్
- **క్రీడాంశాలు:** అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, ఫుట్‌బాల్, టెన్నిస్, బాస్కెట్‌బాల్, టీటీ, వాలీబాల్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 5
- **వెబ్‌సైట్:** www.incometaxhyderabad.gov.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్-డి, హైకోర్టు : జాగ్రఫీ, పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 'పాయింట్ నెమో' ఏ మహాసముద్రంలో ఉంది?



## పోటీ పరీక్షల ప్రత్యేకం
### కరెంట్ అఫైర్స్

**1. 2025, జనవరి 25 నుంచి 2030, జనవరి 24 వరకు భారత ప్రభుత్వ ఫ్లోటింగ్ రేట్ బాండ్స్, 2035పై వర్తించే వడ్డీరేటు ఎంత?**
1) 5.75 శాతం 2) 6.25 శాతం
3) 6.50 శాతం 4) 6.66 శాతం

**2. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కోసం కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన మొత్తం వ్యయం ఎంత?**
1) రూ.14,500 కోట్లు
2) రూ.16,300 కోట్లు
3) రూ.18,000 కోట్లు
4) రూ.20,000 కోట్లు

**3. అంతర్జాతీయ సరస్వతి మహోత్సవ్-2025 ఏ రాష్ట్రంలో జరిగింది?**
1) హర్యానా 2) గుజరాత్
3) పంజాబ్ 4) ఉత్తరప్రదేశ్

**4. 2025, జనవరిలో ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో రూ.830 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా ఏ సంస్థ తక్కువ ఆదాయ, మధ్య ఆదాయ వర్గాలకు గృహ రుణాలను అందించడం ద్వారా అంతరాలను పరిష్కరించడానికి ఉపయోగించబడుతుంది. ప్రత్యేకించి మహిళల్లో ఇంటి యజమానులను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది?**
1) వరల్డ్ బ్యాంక్
2) ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్
3) ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్
4) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**5. ఏ ఫిన్‌టెక్ కంపెనీ ఇ-రూపాయి వ్యాలెట్ బీటా వెర్షన్‌ను మొదటిసారి ప్రారంభించింది?**
1) పేటీఎం 2) ఫోన్ పే
3) గూగుల్ పే 4) సీఆర్ఈడీ

**6. ఎంఎస్ఎంఈలకు రుణ హామీలను అందించడానికి ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన పథకం పేరు?**
1) క్రెడిట్ లింక్డ్ క్యాపిటల్ సబ్సిడీ స్కీమ్
2) స్టాండ్‌అప్ ఇండియా స్కీమ్
3) మ్యూచువల్ క్రెడిట్ గ్యారంటీ స్కీమ్
4) ప్రధానమంత్రి ముద్ర యోజన

**7. 76వ గణతంత్ర దినోత్సవం 2025లో ఉత్తమ శకట అవార్డును గెలుచుకున్న రాష్ట్రం?**
1) ఉత్తరప్రదేశ్ 2) పంజాబ్
3) తెలంగాణ 4) రాజస్థాన్

**8. దేశంలో సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఎక్కడ నిర్వహించారు?**
1) పనాజీ 2) హైదరాబాద్
3) చెన్నై 4) బెంగళూరు

**9. ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమాన్ని ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?**
1) వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ
2) పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖ
3) పెట్రోలియం, నేచురల్ గ్యాస్ శాఖ
4) వాణిజ్య, పరిశ్రమల శాఖ

**10. గ్రామీణ క్రికెట్ లీగ్‌ను ప్రారంభించిన మొదటి రాష్ట్రం?**
1) గుజరాత్ 2) జార్ఖండ్
3) బీహార్ 4) తెలంగాణ

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 4 | 2. 2 | 3. 1 | 4. 3 | 5. 4 |
| 6. 3 | 7. 1 | 8. 1 | 9. 3 | 10. 3 |

**1. ముంబైలో ఫిబ్రవరి 1న బీసీసీఐ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్న భారత దిగ్గజ మాజీ క్రికెటర్ ఎవరు?**
1) సౌరవ్ గంగూలీ
2) కపిల్ దేవ్
3) సచిన్ టెండూల్కర్
4) రవిచంద్రన్ అశ్విన్

**2. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజనను ఎన్ని జిల్లాల్లో అమలు చేయాలని ప్రతిపాదించారు?**
1) 150 2) 200
3) 100 4) 125

**3. 2025 బడ్జెట్ ప్రకారం కిసాన్ క్రెడిట్ కార్డ్‌పై పెంచిన పరిమితి ఎంత?**
1) రెండు లక్షలు
2) మూడు లక్షలు
3) నాలుగు లక్షలు
4) ఐదు లక్షలు

**4. వ్యవసాయ అభివృద్ధి ఇంజిన్‌కు సంబంధించి సరైన ప్రకటనను గుర్తించండి.**
ఎ. పప్పు ధాన్యాల్లో ఆత్మనిర్భర్ భారత్ కోసం ఐదు సంవత్సరాల మిషన్
బి. రైతుల నుంచి పప్పు ధాన్యాలను సేకరించడాన్ని ఎన్ఏఎఫ్ఈడీ, ఎన్‌సీసీఎఫ్ చొరవ తీసుకున్నాయి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**5. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల మహిళా వ్యవస్థాపకులకు మొదటిసారి ఎంతవరకు టర్మ్ రుణాలు అందించే నూతన పథకాన్ని బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు?**
1) రూ. కోటి
2) రూ. రెండు కోట్లు
3) రూ. ఐదు కోట్లు
4) రూ. 10 కోట్లు

**6. ఐదేళ్లపాటు ప్రభుత్వం ఎన్ని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనుంది?**
1) 20,000 2) 40,000
3) 45,000 4) 50,000

**7. పాఠశాలలు, ఉన్నత విద్య కోసం డిజిటల్ రూపంలో భారతీయ భాషా పుస్తకాలను అందించే పథకం ఏమిటి?**
1) భారతీయ భాషా పుస్తక్ స్కీం
2) భారతీయ పుస్తక్ భాషా స్కీం
3) భారతీయ నాగరిక్ పుస్తక్ స్కీం
4) భారతీయ పుస్తక్ స్కీం

**8. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఏర్పాటుకు కేటాయించిన బడ్జెట్ ఎంత?**
1) రూ. 500 కోట్లు
2) రూ. 300 కోట్లు
3) రూ. 200 కోట్లు
4) రూ. 150 కోట్లు

**9. ప్రధానమంత్రి స్వనిధి పథకాన్ని ఎంత పరిమితితో పునరుద్ధరించాలని భావిస్తున్నారు?**
1) 10,000 2) 25,000
3) 30,000 4) 40,000

**10. 2025-26 బడ్జెట్ ప్రకారం వ్యక్తిగత ఆదాయం ఎన్ని లక్షల వరకు ఉంటే పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు?**
1) రూ.8 లక్షలు
2) రూ.10 లక్షలు
3) రూ.12 లక్షలు
4) రూ.14 లక్షలు

**11. భారత మహిళల జట్టు ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి వరుసగా రెండో ఐసీసీ మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది. జట్టు కెప్టెన్ ఎవరు?**
1) గొంగడి త్రిష 2) ఆయూషి శుక్లా
3) వైష్ణవి శర్మ 4) నిక్కి ప్రసాద్

**12. 'ఇండియన్ రినైసాన్స్:ది మోదీ డికేడ్' పుస్తకాన్ని న్యూఢిల్లీలో ఎవరు విడుదల చేశారు?**
1) పీఎం మోదీ
2) అమిత్ షా
3) ద్రౌపది ముర్ము
4) రాహుల్ గాంధీ

**13. లతికా కట్ట ఇటీవల మరణించారు. ఆమె ఏ కళారూపంలో ప్రసిద్ధి?**
1) సాహిత్యం 2) శిల్పాలు
3) నృత్యం 4) సంగీతం

**14. ప్రపంచం నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధుల దినోత్సవాన్ని ఏటా ఎప్పుడు పాటిస్తారు?**
1) జనవరి 29 2) జనవరి 25
3) జనవరి 30 4) జనవరి 31

**15. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) రాకేష్ అషన
2) రాజేష్ నిర్వాన్
3) సుబోధ్ గౌడ
4) అర్విండ్ కుమార్

**16. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?**
1) ఫిబ్రవరి 1 2) ఫిబ్రవరి 2
3) ఫిబ్రవరి 3 4) ఫిబ్రవరి 4

**17. 9వ ఆసియా శీతాకాల క్రీడలకు ఆతిథ్యం ఇచ్చే దేశం ఏది?**
1) చైనా 2) బంగ్లాదేశ్
3) ఇండియా 4) శ్రీలంక

**18. ఆంకోసెర్సియాసిస్‌ను నిర్మూలించిన మొదటి ఆఫ్రికన్ దేశం ఏది?**
1) కెన్యా 2) లిబియా
3) అల్జీరియా 4) నైగర్

**19. మొదటి రైసినా మిడిల్ ఈస్ట్ కాన్ఫరెన్స్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
1) అబుదాబి 2) రియాద్
3) కైరో 4) బైరుట్

**20. గృహ వినియోగ వ్యయ సర్వే ఏ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రచురితమవుతుంది?**
1) ఆర్థిక శాఖ
2) గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ
3) వినియోగదారుల వ్యవహారాల శాఖ
4) గ్రామీణాభివృద్ధి శాఖ

**21. ఆక్సియమ్ మిషన్ 4 పైలట్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) మోహన్ సింగ్
2) నరేందర్ చత్రత్
3) అరుణ్ కుమార్
4) శుభాన్షు శుక్లా

**22. ఇటీవల వార్తల్లో కనిపించిన 'పాయింట్ నెమో' ఏ మహాసముద్రంలో ఉంది?**
1) అట్లాంటిక్ మహాసముద్రం
2) పసిఫిక్ మహాసముద్రం
3) ఆర్కిటిక్ మహాసముద్రం
4) హిందూ మహాసముద్రం

**23. క్రిస్టీన్ కార్ల కంగాలూకు 2025లో భారత్ ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డును ప్రదానం చేసింది. క్రిస్టీన్ కార్ల కంగాలూ ఏ దేశానికి అధ్యక్షురాలిగా ఉన్నారు?**
1) గయానా
2) ఫిజి
3) ట్రినిడాడ్, టొబాగో
4) సురినామ్

**24. 2025 సీనియర్ నేషనల్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?**
1) పయాస్ జైన్
2) సాతియన్ జ్ఞానశేఖరన్
3) హర్మీత్ దేశాయ్
4) మనుశ్ షా

**25. కిరణ్ రావు దర్శకత్వం వహించిన ఏ చిత్రం జపాన్ అకాడమీ ఫిల్మ్ ప్రైజ్ 2024కి నామినేట్ అయింది?**
1) దోబీఘాట్
2) లా పతా లేడీస్
3) సీక్రెట్ సూపర్ స్టార్
4) దంగల్

**26. అసోంలోని ఏ నగరాన్ని ఇటీవల పూర్తి స్థాయి నగరంగా అప్‌గ్రేడ్ చేసి రాష్ట్ర రెండో రాజధానిగా ప్రకటించారు?**
1) గువాహటి 2) దిబ్రుఘర్
3) సిల్చార్ 4) జోర్హట్

**27. రైల్వే మంత్రిత్వ శాఖ సూపర్ యాప్ స్వరైల్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్‌ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**
1) సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్
2) ఇండియన్ రైల్వే స్టేషన్స్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ లిమిటెడ్
3) రీసెర్చ్ డిజైన్, స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్
4) సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 2.3 | 3. 4 | 4.2 | 5. 2 |
| 6. 4 | 7.1 | 8. 1 | 9.3 | 10. 3 |
| 11.4 | 12.2 | 13.2 | 14.3 | 15. 2 |
| 16.2 | 17.1 | 18.4 | 19.1 | 20. 2 |
| 21.4 | 22.2 | 23.3 | 24.4 | 25. 2 |
| 26.2 | 27.1 | | | |

**1. ఏటా ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ రోజుగా నిర్వహిస్తారు. 2025 కోసం నిర్ణయించిన థీమ్ ఏమిటి?**
1) United by Unique
2) Close the care gap
3) I am and I will
4) None

**2. ప్రపంచ చెస్ చాంపియన్ డి.గుకేష్‌ను ఓడించి టాటా స్టీల్ మాస్టర్స్ 2025 చెస్ టోర్నమెంట్‌ను ఎవరు గెలుచుకున్నారు?**
1) అర్జున్ ఇరిగేసి
2) డింగ్ లారెన్
3) ప్రజ్ఞానంద
4) మికరు నకముర

**3. కేంద్ర బడ్జెట్ 2025-26 రక్షణ మంత్రిత్వ శాఖ కోసం రూ. 6.8 లక్షల కోట్లు కేటాయించింది. ఇది గత సంవత్సరం బడ్జెట్ కంటే ఎంత పెరుగుదల?**
1) 9.55 శాతం
2) 8.45 శాతం
3) 7.23 శాతం
4) 3.45 శాతం

**4. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ దేని కోసం ముఖ్యమైన బ్యాంక్ అస్యూరెన్స్ భాగస్వామ్యాన్ని ప్రకటించాయి?**
1) ఇన్సూరెన్స్
2) క్రెడిట్ కార్డ్‌ల జారీ
3) డిజిటల్ బ్యాంకింగ్
4) ఎంఎస్ఎంఈ లోన్స్ కల్పించడానికి

**5. ఆర్థిక సర్వే ప్రకారం దేశంలో అత్యధిక మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు ఉన్న రాష్ట్రం?**
1) అసోం 2) సిక్కిం
3) మణిపూర్ 4) తెలంగాణ

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 1 | 4. 1 | 5. 2 |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639
